తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల  కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
17 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# శ్రీధర్ బాబు మార్క్ అభివృద్ధి

## మంథనిలోని 5 మండలాలకు భారీ నిధులు

### రూ. 4.79 కోట్ల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్ పూర్, రామగిరి, పాలకుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో ఫ్రీజర్ బాక్స్ తో కూడిన వైకుంఠ రథలు, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు , బస్సు షెల్టర్ల నిర్మాణం, ఎల్ఈడి స్క్రీన్ విత్ ఫ్యాన్, సోలార్ లైటింగ్ బోర్డు) అభివృద్ధి పనులకు గాను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ నిధుల క్రింద 4 కోట్ల 79 లక్షల నిధులను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. వైకుంఠ రథలు.. మంథని మండలం 1) అడవి సోమన్ పల్లి - 20 లక్షలు, 2) ఎక్లాస్ పూర్ - 20 లక్షలు, 3) గుంజపడుగు - 20 లక్షలు, 4) మైదుపల్లి - 20 లక్షలు, ముత్తారం మండలం 1) మచ్చుపేట - 20 లక్షలు, 2) కేశనపల్లి - 20 లక్షలు, రామగిరి మండలం.. 1) సుందిళ్ళ - 20 లక్షలు, కమాన్ పూర్ మండలం.. 1) కమాన్ పూర్ - 20 లక్షలు, పాలకుర్తి మండలం.. 1) కన్నాల - 20 లక్షలు చిల్డ్రన్ పార్కుల వివరాలు.. మంథని మున్సిపాలిటీ/ మండలం 1) గంగాపురి స్కూల్ ? 13 లక్షలు 2) అడవిసోమన్ పల్లి ? 13 లక్షలు, 3) సూరయ్యపల్లి ? 13 లక్షలు, 4) వెంకటాపూర్ - 13 లక్షలు, ముత్తారం మండలం, 1) అడవిశ్రీరాంపూర్ ? 13 లక్షలు, 2) మైదంబండ - 13 లక్షలు, రామగిరి మండలం..1) చందనాపూర్ - 13 లక్షలు, 2) సుందిళ్ళ - 13 లక్షలు, కమాన్ పూర్ మండలం..1) కమాన్ పూర్ - 13 లక్షలు, 2) రొంపికుంట ? 13 లక్షలు, ఓపెన్ జిమ్ సెంటర్ల వివరాలు.. మంథని మండలం 1) పుట్టపాక - 13 లక్షలు, 2) గోపాల్ పూర్ ? 13 లక్షలు, కమాన్ పూర్ మండలం 1) నాగారం - 13 లక్షలు.. న్యూ మోడల్ బస్ షెల్టర్లకు సంబంధించిన వివరాలు.. మంథని మండలం..1) నాగేపల్లి (క్రాస్) - 10 లక్షలు, 2) ఎక్లాస్ పూర్ ? 10 లక్షలు, 3) లక్కేపూర్ - 10 లక్షలు, 4) వెంకటాపూర్ (క్రాస్) - 10 లక్షలు, 5) భట్టుపల్లి - 10 లక్షలు, 6) నాగారం (కన్నాల క్రాస్) - 10 లక్షలు, 7) గుమ్నూర్ (లక్ష్మీపూర్ క్రాస్) ? 10 లక్షలు, ముత్తారం మండలం 1) ధర్యాపూర్ మోడల్ స్కూల్ - 10 లక్షలు, 2) కేశనపల్లి - 10 లక్షలు, 3) సీతంపేట (ఖమ్మంపల్లి రోడ్) - 10 లక్షలు, రామగిరి మండలం 1) ఆదివారంపేట - 10 లక్షలు, 2) పన్నూర్ - 10 లక్షలు, కమాన్ పూర్ మండలం 1) కమాన్ పూర్ - 10 లక్షలు మంజూరు అయిన వాటిలో ఉన్నాయి. మంథని నియోజకవర్గం - పెద్దపల్లి జిల్లాలోని 5 (మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి) మండలాలకు సి ఎస్ ఆర్ క్రింద 4 కోట్ల 79 లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి 5 మండల్లాలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు, పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# భూ సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నినాదంతో

# మెగా క్రికెట్ టోర్నమెంట్

- యువత మత్తుకు దూరంగా ఉండాలి
- మత్తు వదులు మైదానంలో అడుగు పెట్టు
- పెద్దపల్లి లో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- ముత్యాల నరేష్ ముదిరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దపల్లి నియోజకవర్గం



**పెద్దపల్లి,ఏప్రిల్ 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు బుధవారం యువజన కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వెంకటేష్ పాల్గొని మిగతా 2లో

# భానుడి భగభగలు..

### వాతావరణ శాఖ హెచ్చరికలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
సూర్యుడు విశ్వరూపం చూపిస్తున్నాడు. భానుడి భగభగలతో రాష్ట్రం ఉడికిపోతుంది. మండిపోతున్న ఎండల కారణంగా చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఇబ్బంది పడుతున్నారు.అయితే ఇప్పటికే పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపీ. ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**
అవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకపోవడం మంచిది.శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండటానికి తగినంత నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ తీసుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ లేదా రుమాలు ధరించడం శ్రేయస్కరం.

# అంజన్న సన్నిధిలో బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి



**మల్యాల ఏప్రిల్ 16 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో గురువారం జగిత్యాల ఫస్ట్ అదనపు సెషన్స్ న్యాయమూర్తి సి.సునీత రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేదమంత్రాలతో జడ్జి దంపతులకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం స్వామివారి సాక్షిగా న్యాయమూర్తిగా తన బాధ్యతలను స్వీకరించడం విశేషంగా నిలిచింది. ఆలయ స్థానాచారి కపిందర్ జడ్జి దంపతులకు శేషవస్త్రం అందించి,స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు,ఎస్ఐ నరేష్,ఏఎస్ఐ రమణారెడ్డి,టెంపుల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన భూపతిపూర్ కస్తూరిబా గాంధీ విద్యాలయం

**ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థిని బట్టు సౌమ్యకి ఘన సన్మానం**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 16(జనంసాక్షి) :**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సుల్తానాబాద్ మండల స్థాయి సమావేశం లో ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు పొందిన సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థిని బట్టు సౌమ్య (994/1000) ను గురువారం శాలువా, మెమొంటో తో జిల్లా, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం సుల్తానాబాద్ మండలం గ్రామీణ ప్రాంతం నుండి చదువుకుని రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని.. ఇలాంటి మరిన్ని ఫలితాలు కేజీబీవీ నుండి రావాలని.. విద్యార్థులను ఉన్నత స్థాయిలో గుర్తింపు పొందే విధంగా చేయాలని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. పట్టుదలతో చదివి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన సౌమ్యను అందరూ స్టూడెంట్స్ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తహసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, డిల్పీవో దేవికా దేవి, ఎంఈఓ రాజయ్య, సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్, కస్తూర్బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ మోతే స్వప్న, భూపతిపూర్ సర్పంచ్ చిన్నయ్య, తో పాటు పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు వరప్రదీప్ తొర్రికొండ ప్రభాకర్ బట్టు సౌమ్యను అభినందించారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ న .

### - ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డి బాల్బీర్ కౌర్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 16(జనంసాక్షి) :**



తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 2026-2027 విద్యాసంవత్సరానికిగాను 6వ తరగతి నుండి 9వ తరగతి ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ 2026 (ఆదివారం) నాడు నిర్వహించబడును 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు 7వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 4.00 వరకు నిర్వహించబడును. ప్రవేశ పరీక్ష స్థానిక గర్రెపల్లి మోడల్ స్కూల్ లో నిర్వహించబడును.ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను టిఈఎల్ఏఎన్జిఏఎన్ఏఎమ్ఎస్.సిజిజి.జీఓవి.ఐఎన్ వెబ్సైట్ అని తెలిపారు.నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు పరీక్షలోని 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి మరియు సమాధానాలను ావీ= షీట్లపై గుర్తించాలి.హాల్ టికెట్ యొక్క సూచనలను పాటిస్తూ పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోగలరు.

## పిరమైన కూరగాయల ధరలు

**ముస్తాబాద్ ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

ఉన్నట్లుండి కూరగాయల ధరలు అమాంతం పెరిగిపో వడంతో ఎలా కొనాలి ఏమి తినాలి అనే ఆలోచనలో పడ్డారు. సామాన్యులు అకాల వర్షాల వల్ల పంటకు నష్టం జరగడం, వేసవి కాలం క్రమంలో ధరలు ఆమాం తం పెరుగుతున్నాయి. కొన్నిచోట్ల వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి ధరలను పెంచేస్తున్నారు. దీంతో ఇప్పుడు కూరగాయల ధరలు రెండింతలు పెరిగాయి. టమాటా ధరలు మళ్లీ పెరిగాయి. ఇటీవల కిలో రూ.10కి లభించగా. ఇప్పుడు రూ.20కిపైగా పలుకుతున్నాయి.ప్రస్తుతం హైదరాబాద్లోని కూకట్ పల్లి రైతు బజార్లో కేజీ టమాటా రూ.23, వంకా య రూ.18, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.40, బజ్జిమిర్చి రూ.21, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.11, బీన్స్ రూ.60, క్యారెట్ రూ.23, గోబిపువ్వు రూ.25, దొండకాయ రూ.23, చిక్కుడుకాయ రూ.50, గోరుచిక్కుడు రూ.28కి లభిస్తోంది.ఇక కేజీ బీట్ రూట్ రూ. 23, క్యాప్సికం రూ.33, ఆలుగడ్డ రూ.17, కీర రూ.18, దోసకాయ రూ.13, సొరకాయ రూ. 15,. పొట్లకాయ రూ.18, కంద రూ.30, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.18, చామగడ్డ రూ.28, చిలకడదుంప రూ.25, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.45, ఎండుమిర్చి రూ.260 పలుకుతున్నాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నినాదంతో మెగా క్రికెట్ టోర్నమెంట్



ట్రాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి సిఐ కె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం మరియు గంజాయి వైపు వెళ్తూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత క్రీడల్లో రాణించాలని అలాగే క్రీడల్లో పాల్గొని జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందుకోవాలని క్రీడల్లో కూడా ఉద్యోగాలు సాధించుకోవచ్చునని దీనిని స్ఫూర్తి గా తీసుకొని యువత ముందడుగు వేయాలని కోరారు.అనంతరం పెద్దపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు వదలండి మైదానంలోకి రండి అనే నినాదంతో యువత ముందుకు రావాలని పిలుపునివ్వడంతో బుధవారం ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని యువత మైదానంలోకి వచ్చి క్రికెట్ ఆడే విధంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించుకోవడం పట్ల యువత చాలా సంతోషంగా ఉందని అన్నారు...పెద్దపల్లి నియోజకవర్గంలోని క్రికెట్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ద్వారా వారి నైపుణ్యాన్ని నిరూపించుకొనే అవకాశం ఉంటుందని అన్నారు.యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండేలా ఈ క్రికెట్ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు.ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పోలీస్ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ లు, నియోజకవర్గ సర్పంచ్, ఉపసర్పంచ్ లు మరియు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిలు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు,అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ భాయ్,అసెంబ్లీ కార్యదర్శి అభినయ్ గౌడ్, కోడపత్రి మధుకర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు,ఓదెల మండల అధ్యక్షులు సిరిసెటి రాహుల్,సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఒర్రె అజయ్ యాదవ్,జూలపల్లి మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్,వెలిశాల రాకేష్ మరియు ఉపాధ్యక్షులు రాకేష్ యాదవ్,గుర్రాల వాసు,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దిక్సూచి ప్రజాపాలన పట్టణ ప్రణాళిక

**❑ మున్సిపల్ అభివృద్దే లక్ష్యంగా కార్యాచరణ ❑ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ వేగంగా మరింత అభివృద్ధి ❑ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**





**సుల్తానాబాద్,ఏప్రిల్ 16(జనంసాక్షి) :**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా పలు కార్యచరణ ప్రణాళికల కోసం పలువురు అధికారుల ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళ్ళనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. గురువారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించగా అన్ని శాఖల అధికారులతో పాటు వివిధ మహిళ సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని అన్ని వార్డులలో విజయవంతంగా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా నూతనంగా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. రానున్న రోజులలో లక్షల రూపాయలతో మున్సిపల్ను సుందరంగా తీర్చిదిద్దే ప్రణాళిక కొనసాగుతోందని, సుల్తానాబాద్ మున్సిపల్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

సుల్తానాబాద్ మున్సిపల్ పన్నులు చెల్లించుటలో ముందంజలో ఉందని, కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది కృషి చేస్తున్నారని రాధాకృష్ణ తెలిపారు. ఏ సమస్య ఉన్న మున్సిపల్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. ముఖ్య అతిథి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధిలో అగ్రగామిగా నిలువబోతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రాంగ్ డ్రైవింగ్ చేయవద్దని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఓవర్టేక్ చేయవద్దని ఫాస్ట్ రన్నింగ్ తో వెళ్ళవద్దని ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవ్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు బజారున పడ్డాయని అలాంటి పరిస్థితులు రాకముందే ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ సందర్భంగా పలు విభాగాలకు చెందిన అధికారులు మాట్లాడి సలహాలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమానికి మరో అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి 99 రోజుల వివిధ ప్రభుత్వ అధికారుల కార్యాచరణ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు సహాయ సహకారాలతో సుల్తానాబాద్ మున్సిపల్ను సుందరంగా తీర్చి దిద్దుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నామని రాజిరెడ్డి, సర్పంచులు దీకొండ భూమేష్, గుడుగుల సతీష్,కో దాటి సాయి కిరణ్, కర్రె కవిత, ఏరుకొండ రమేష్, వీరగోని రమేష్ గౌడ్, కొ త్తూరి స్వరూప రవి, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు కందునూరి సమత గరిగే శోభారాణి,ఉట్ల వర ప్రదీప్,తొర్రి కొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, చింతల రాజు,ఈర్ల స్వరూప,గాదాసు మంజుల,వేగోళం పద్మ,ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్ర కుమార్, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య డి ఎల్ పి ఓ దేవికా దేవి, తో పాటు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మి మల్లారెడ్డి ఏసీ ఫంక్షన్ హాల్‌లో గురువారం ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం అధ్యక్షతన జరిగింది. స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని సభలో చదివి వినిపించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్‌రెడ్డి సభలో అందరితో ప్రతిజ్ఞ చేయించారు. స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లేలా తెలంగాణ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పైళ్ల పరిష్కారం చేపట్టారన్నారు. పంటల మార్పిడి పద్ధతిని రైతులు పాటించి అధిక ఆదాయాలను, పంట మార్పిడి పద్ధతిని అవలంబించి అధిక లభాలను పొందాలని పిలుపునిచ్చారు. వరి పంటలో సన్నాల్లనే పండించాలని మొక్కజోన్న, సన్‌ఫ్లవర్, వేరుశనగ, పెసర, బబ్బర, చిరుధాన్యాల పంటను ఫామ్ ఆయిల్ తోటలను పెంచాలని ఆమె రైతులను కోరారు. గతంలో పేదలు తినే అంబలి, మొక్కజోన్న ఘుట్కలను నేడు రెస్టారెంట్లలో పెద్దపెద్ద ఏసి హోటళ్లలో తినే రోజులు వచ్చినాయని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నంగా ఉన్నప్పటికి రేవంత్‌రెడ్డి సర్కార్ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను చేపడుతుందని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి అండగా ఉండాలని హరిదాస్‌నగర్ సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్ కోరారు. తిమ్మాపురం సర్పంచ్ అందె సుభాష్, దుమాల సర్పంచ్ శరవిందు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచులు గెలిచిన చోట ప్రభుత్వ నిధులు ఇస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిచిన చోట నిధులు ఇవ్వటం లేదని పక్షపాతంలో వ్యవహరిస్తున్నారని ప్రజాపాలన ప్రభుత్వంలో అలా జరగకూడదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, తహాశీల్దార్ సుజాత, ఎంపీడీవో సత్తయ్య, మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎలగందుల నరసింహులు, కొండ రమేష్ గౌడ్, దొమ్మాటి నర్సయ్య,బాలరాజు నర్సా గౌడ్, అజ్మీరా తిరుపతి గౌడ్, ఇల్లందుల



గీతాంజలి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఆయా గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నేవూరి లక్ష్మి మల్లారెడ్డి, ఏసి ఫంక్షన్ హాల్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా సభలో పాల్గొన్న వారందరూ తిలకించారు. స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని సభలో ప్రదర్శించడంలో విఫలమయ్యారు.



## మత్స్య శాఖలో సభ్యత్వాలు ఇప్పించడమే మా అంతిమ లక్ష్యం

### టిఆర్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచమ్మల వెంకటేష్ ముదిరాజ్

**జనం సాక్షి జగిత్యాల జిల్లా :**
తెలంగాణ ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం టిఆర్ఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం రోజున 5 గ్రామాల ముదిరాజ్ సోదరులతో కలిసి జగిత్యాల జిల్లా మత్స్య శాఖ అధికారులను కలవడం జరిగింది. 5 గ్రామాలకు నూతన సొసైటీ సభ్యత్వాలు చేయాలని దరఖాస్తు ఇవ్వడం జరిగింది. టిఆర్ఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద సంఖ్యలో గ్రామాలలో మన వాళ్లను చైతన్యం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడమే కాకుండా ఆకాశం ఉన్న చోట మత్స్య శాఖలో సభ్యత్వాలు ఇప్పించడమే మా అంతిమ లక్ష్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచమ్మల వెంకటేష్ ముదిరాజ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము ముదిరాజ్ ముదిరాజ్ మండల అధ్యక్షులు వెంకట రాములు ముదిరాజ్ సామ గంజి రాజు ముదిరాజ్ టిఆర్ఎంఎస్ మండల జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఆక్వా గార్డ్ యంత్రాల పంపిణీ దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత

**ముస్తాబాద్ ఏప్రిల్ 16 జనంసాక్షి**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్ర తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల కేంద్రాల్లో, నిర్వహించారు. మండల కేంద్రంలో గురువారం మండల సభ నిర్వహించగా, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ అనూష, తాసిల్దార్ ఫారుక్, వ్యవసాయ అధికారి అనూష, ఎస్సై గణేష్, హౌసింగ్ ఏఈ, మండల వైద్య అధికారి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ,మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. ఎప్పుడైనా యుద్దాలు, రోగాలతో ఎక్కువ మంది చనిపోతారని అందరూ భావిస్తారని, కానీ గత ఏడాది దేశంలో గత ఏడాది . ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్



పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని వెల్లడించారు.

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ పక్కాగా అమలు చేయాలి**

నో హెల్మెట్. నో ఎంట్రీ కార్యక్రమాన్ని గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అందరి రక్షణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు వరితో పాటుగా ఆయిల్ పామ్ సాగు చేయాలని, దీంతో మంచి దిగుబడి, మద్దతు ధర వస్తునద్నని, రైతులకు సబ్సిడీ పై మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తారని తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు మహిళలు వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షునిగా సుజిత్ రెడ్డి



**చొప్పదండి,ఏప్రిల్16 (జనంసాక్షి ) :**
చొప్పదండి మునిసిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షునిగా పదో వార్డ్ కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సుజిత్ రెడ్డిని కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా సుజిత్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై గంబీరావుపేటలో అవగాహన సదస్సు

**గంభీరావుపేట ఏప్రిల్ 16 (జనం సాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగాచేపట్టిన ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా మండల కేంద్రంలో గాయత్రి గార్డెన్ లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ప్రత్యేక అధికారి. ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి. ఎస్సై అనిల్ కుమార్ ఏఎంసి చైర్మన్ విజయ పాల్గొని ప్రజా పాలనలో చేపట్టిన పథకాలు వివరిస్తూ మండలంలో అన్ని గ్రామాల సర్పంచులు ఆయా శాఖల అధికారులు పాల్గొని సమావేశ ప్రారంభం దశలో తెలంగాణ జాతీయ గీతం మొదలుకొని మండలంలో ఇందిరమ్మ ఇండ్లు. గృహజ్యోతి 500 కే గ్యాస్ సిలిండర్. సన్న బియ్యం కళ్యాణ లక్ష్మి వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డులు వృద్ధాప వితంతు గీత కార్మిక వికలాంగుల చేనేత బీది కార్మికుల ఒంటరి మహిళ పెన్షన్స్ తో పాటు రైతుబంధు రైతు బీమా పథకాన్ని అందిస్తూ లబ్ధిదారులు ఆర్థికంగా బలోపేతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల పురోగతిని ప్రభుత్వం చేపట్టబోతున్న పథకాలను వివరించారు. అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించి స్టాళ్లు ఏర్పాటు చేసి రైతులకు నానో యూరియా రాష్ట్ర





ప్రభుత్వం సబ్సిడీ ధర ఆయిల్ ఫామ్ పంటలు వేసుకొని ధర లబ్ది పొందవచ్చని సూచిస్తూ అలాగే అంగన్వాడి టీచర్లు పౌష్టిక ఆహారం స్టాల్లో రకరకాల పిండి పదార్థాలతో పాటు ఆరోగ్యకరమైన బలమైన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 28 నెలల్లో చేపట్టిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వారికి తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి వడ్డీ లేని రుణాలు స్వశక్తి సంఘాల ద్వారా అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వమని తెలిపారు. మండలంలో కొత్తపెల్లి గ్రామానికి రెండు బ్యాటరీ ట్రై సైకిల్ . మండలంలోని ఐదు అంగన్వాడి కేంద్రాలకు ఆక్వా గార్డ్ వాటర్ మినరల్ సెట్ లను మండల అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు అలాగే కొత్తపెల్లి సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నాగపురి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నయని ఇచ్చిన హామీలను మహిళలకు 2500 రూపాయలతో పాటు కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం అందించాలని కోరారు. చివరి దశలో సభలో జై

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం హాజరైన ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, ఎస్సై అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు,,**

తెలంగాణ బిఆర్ఎస్ నాయకుడు చివరి దశలో జై తెలంగాణ అని ఉప సర్పంచ్ అనగా కాంగ్రెస్ నేతలు జై కాంగ్రెస్ అంటూ సభలో నినాదాలు మారిమోగా బిఆర్ఎస్ కు సంబంధించిన ఉప సర్పంచ్ సమావేశం ముందటికి వచ్చి జై తెలంగాణ నినాదాలు చెయ్యగా టిఆర్ఎస్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా ఎస్సై అనిల్ కుమార్ నినాదాలు చేస్తున్న కార్యకర్తలను చెదరగొట్టి వారి స్థానాల్లో కూర్చొని బీఆర్ఎస్ నాయకుల్ని శాంతింపజేసి బయటికి పంపించగా సమస్య సద్దుమనిగింది. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు. ఎంపీడీవో రాజేందర్ తహసిల్దార్ మారుతి రెడ్డి ఎస్సై అనిల్ కుమార్ గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఏఎంసీ చైర్మన్ విజయ. . బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు నాగపురి బాలరాజ్ గౌడ్ అన్ని గ్రామాల సర్పంచులు ఆయా శాఖల అధికారులు అంగన్వాడి ఆశా వర్కర్ రెవెన్యూ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళకు అత్యంత నైపుణ్యంతో

# తక్షణ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారు

### - వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్

**పెద్దపల్లి,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం మండలం రొంపికుంట గ్రామానికి చెందిన 36 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రావటం జరిగింది. వైద్యులు చేసిన పరీక్షల్లో గర్భధారణ గర్భాశయంలో కాకుండా ఫాలోపియన్ ట్యూబులో (ఎక్టాపిక్ ప్రెగ్నెన్సీ) జరిగినట్లు గుర్తించారు. అది పెరిగి పగిలిపోవడంతో ( రిపీట్యూర్డ్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ) ఆమె పరిస్థితి అత్యంత ప్రమాద కరం గా మారగా ఆమెకు హిమోగ్లోబిన్(ఎచ్ బి)కేవలం 7 గ్రాములు మాత్రమే ఉండగా, సిస్టోలిక్ బ్లడ్ ప్రెజర్ 70కి పడిపోయింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వైద్యులు అత్యంత నైపుణ్యంతో తక్షణ శస్త్రచికిత్స (సాల్పింజో-ఓఫరెక్టమీ) నిర్వహించి పేషంట్ ప్రాణాలను కాపాడారు. ఈ శస్త్రచికిత్సలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, అనేస్తేషియా డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ సర్జరీ తో పాటు మరొక పేషెంట్ కు యూరాలజీ సర్జరీ కూడా చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్స లో పాల్గొన్న వైద్యుల బృందం డా. సంతోష్, డా. సాయి ప్రసాద్ మరియు డా. రామం. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ



ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు,కంటి స్కానింగ్, కంటి శస్త్ర చికిత్సలు, కంటికి సంబంధించిన ఫాకో శస్త్ర చికిత్సలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించు కోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరిం టెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శు



భ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని,ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, (ఆర్ ఎం ఓ)ని, నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు, ఎవరైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగాలు పెట్టిస్తాం అంటే అలాంటి వారిని నమ్మకూడదు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఏమైనా ఉద్యోగాలు ఉంటే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వారధి సొసైటీ ద్వారానే నియామకాలు వుంటాయి అని తెలిపారు.

## పేదలకు అందించే వైద్యం,విద్య విషయంలో ముందుంటాం..

**జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలకు డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించిన ప్రణవ్..**

**జమ్మికుంట, ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



పేదలకు వైద్యం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, ఇప్పటికే జమ్మికుంటకు(15) లక్షలు, హుజురాబాద్ కు(15) లక్షలు మొత్తం కలిపి 30లక్షలు రెండు ప్రభుత్వ ఆసుపత్రులకు కేటాయించగా,తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలలో డయాలసిస్ సెంటర్ లను మంజూరు చేసిందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఈ మేరకు వైద్య,ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఇక్కడ డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు విన్నవించగా,దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు ఈ విషయమై పలుమార్లు ఆయన దృష్టికి తీసుకుళ్ళగా దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారని,దీనిపై తాను హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. ఈ డయాలసిస్ సెంటర్లకు సహకరించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,జిల్లా మంత్రులు,ఇంచార్జి మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పేదలకు అందించే వైద్య,విద్య విషయంలో తాము ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.

## హిందూ సమ్మేళనం కమిటీ ఏర్పాటు..



గోదావరిఖని, జనంసాక్షి :
హిందూ జన జాగృతి సమితి ఆధ్వర్యంలో కాకతీయ మండలం గౌతమ్ నగర్ హనుమాన్ ఆలయంలో సమావేశం నిర్వహించి హిందూ సమ్మేళనం కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కొమరెవెల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ముప్పు భాస్కర్‌ను ఎన్నుకున్నారు. ఏప్రిల్ 21న సాయంత్రం 5 గంటలకు గౌతమ్ నగర్ సాయిబాబా ఆలయం వద్ద హిందూ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.



## చందుర్తిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మండల సభ

**- హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- వివిధ శాఖల స్టాల్లు ఏర్పాటు**

**- పలువురు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ**

**చందుర్తి ( జనం సాక్షి ):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మండల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మండల సభ గురువారం నిర్వహించగా ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించి పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ డ్రోన్, పలువురు లబ్ధిదారులకు మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.





**వేం నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు**

కమ్మర్పల్లి ఏప్రిల్ 16(జనంసాక్షి )
రాజ్యసభ సభ్యుడిగా గురువారం రోజున ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి ని ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,రూలర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానల మోహన్ రెడ్డి,ఆర్మూర్ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సాయి రెడ్డి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**మల్లాపూర్, ఏప్రిల్16 (జనం సాక్షి)**
మండలంలోని సాతరం గ్రామంలో ఈరోజు ఉదయం 6 గంటలకు గ్రామీణ ఉపాధి పనులు సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ ప్రారంభించారు. ఉపాధి పనులు గ్రామంలోని కాలువలను పూటీకా కార్యక్రమాలను ప్రారంభించి కూలీలకు కావలసిన సదుపాయాలు నిర్వహించాలని ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ కార్తీక్ కు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భేతీజగన్ రెడ్డి గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకులాల ప్రభంజనం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2026 విద్య సంవత్సరానికి సంబందించిన ప్రథమ , ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మానకొండూర్ బాలుర -1 ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఎంపీసీ / బైపీసీ విభాగంలో హుజురాబాద్ బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎన్.రాజకుమార్ స్వామి 948 /1000 , అంజన్న 900 /1000 ఎం.రాహుల్ 916 /1000 , శ్రీనాథ్ రెడ్డి 913 /1000 అలాగే ప్రథమ సంవత్సరంలో మొహమ్మద్ హనీఫ్ 447 /470 , మొహమ్మద్ సమీర్ 445 /470 , షేర్ ఖాన్ 431 /440 , పి.రోహిత్ 431 /440 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో మానకొండూర్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మనోజ్ 460 /500 , ఎండీ. రెహాన్ 446 /500 , రాజేష్ 442 /500 , ఎం.సాగర్ 433 /500 ద్వితీయ సంవత్సరంలో ఎండీ. అష్రాఫ్ 866 /1000 , సి.హెచ్ చందు 857 /1000 , డి.అభిషేక్ 828 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. అదేవిధంగా బాలికల కళాశాలల్లో కరీంనగర్ గర్ల్స్ -2 ఎంపీసీ / బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో తబస్సుమ్ లారా 988 /1000 ,అఫ్రీన్ ఫాతిమా 982 /1000, సాజిదా 981 /1000 ఆలాగే 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సంఖ్య గణనీయంగా ఉన్నారని ప్రథమ సంవత్సరంలో అలీజా మరియం 459 /470 , మెహరోజ్ తంకీన్ 458 /470 , షైక్ సుహానా 450 /470 లతో 400 పైగా మార్కులు



సాధించిన వారు 30 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ ఎన్. సరిత ఈ సందర్భంగా తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో చొప్పదండి బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో జాస్మిన్ 965 /1000 , మౌనిక 959 /1000 , పావని 957 /1000 , శీరీన్ 950 /1000 , రుత్విక 933 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ జి.వారుణీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి , ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్య విధానం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మైనారిటీ గురుకులాల కో ఆర్డినేటర్ రమేష్ లాల్ హత్కర్, విజిలెన్సు అధికారులు ఎం.డి . అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ , అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.డి మిరాజ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనారిటీ గురుకులాల సొసైటీ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ బి. షఫీఉల్లా , డి.ఐ .ఓ సుభాన్ లకు ప్రిన్సిపాళ్లు కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని ఇట్టి అవకాశాన్ని మైనారిటీలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7995057932 కు సంప్రదించాలని కోరారు.

# శ్రీగాథ లో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేసిన నాయకులు..

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు



**గంభీరావుపేట ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
శ్రీగాథ గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ శ్రేణులతో కలిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు లబ్ధిదారులకు గురువారం రోజున ఇంటింటికి వెళ్లి అందజేశారు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులలో కల్వకుంట్ల నర్సింగరావుకు 60000 రాజవ్వకు 23,500 గౌరనేని చంద్రకళకు ?7, 000 జి రాజవ్వ కు 20వేల రూపాయలు మంజూరు అయినాయని పర్ష హన్మాండ్లు తెలిపారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ఎంతోకొంత మేలు చేకూరుస్తుంది అన్నారు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు,పది లక్షల రూపాయల వరకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ల లో ఆరోగ్యశ్రీ పథకము ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీన్ని అట్టడుగు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని పర్ష హన్మాండ్లు ప్రజలకు పిలుపునిచ్చారు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్ సౌకర్యము, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు, ఎంతో కాలం ఎదురుచూస్తున్న కొత్త పెన్షన్స్ కూడా ఈ ప్రభుత్వము లక్ష మందికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నదని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తౌండ్ల దేవేంద్ర నరసింహులు, సుద్దాల రాజమణి మల్లేశం, నాయకులు బందెల ప్రదీప్, పర్ష శ్రీనివాస్, తౌండ్ల స్వామి, గౌరీనేని శ్రావణరావు , గొట్టెముకుల బాలయ్య,గౌరీనేని నరసింగరావు, కత్తుల బాబు, బందెల నరేష్, కల్వకుంట్ల నర్సింగరావు, కల్వకుంట్ల హనుమంతరావు, వేముల రమేష్ గౌడ్, వేముల ప్రశాంత్ గౌడ్, కల్వకుంట్ల హనుమంతరావు, కల్వకుంట వెంకటరావు, భీనవేని శ్రీకాంత్ యాదవ్, గొట్టిముక్కుల భూమలింగం, పర్స నరసింహులు తదితరు పాల్గొన్నారు.



## టీబి వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరం

**మల్లాపూర్, ఏప్రిల్ 16(జనంసాక్షి)**
టిబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ పీఎస్సీలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఘనంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ క్యాంపుకు హాజరైన ప్రజలను ఉద్దేశించి క్షయ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సలహాలను సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం పడటం, చాతిలో పట్టేసినట్టు ఉండడం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి తగు పరీక్షలు చేయించుకొని మందులు వాడాల్సిందిగా సూచించారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో 92 మందికి ఎక్స్ రేపరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని , జిల్లా కోఆర్డినేటర్ కట్ట హరీష్, కమిటీ హెల్త్ ఆర్గనైజర్ లింగ రామ్మోహన్, టిబి సూపర్వైజర్ ఆంజనేయులు.ఉమాదేవి ఎల్ టి.సుమలత స్టాఫ్ నర్స్.మహేశ్వరి ఫార్మసిస్ట్..శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్ విక్రమ్ ఏం ఎల్ హెచ్ పి ఏ ఎంఎంఎస్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం

## పాల్గొన్న బోధన్ డీఎల్పీవో నాగరాజు

బోధన్, ఏప్రిల్ 16 ( జనంసాక్షి ) :



బోధన్ పట్టణం లయన్స్ కంటి ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం విజయవంతమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల లబ్ధిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యమని తెలిపారు. స్టాల్స్ ద్వారా మహిళా సంఘాలు సంబంధించిన పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల తహసీల్దార్ విఠల్, ఇంచార్జి ఎంపీడీవో యెల్ల వేణు, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోరెడ్డి గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ రావ్, వైద్యురాలు జవేరియా సుల్తానా, పీఆర్ ఏఈ లిఖిత, వెటర్నరీ వైద్యులు శ్రీకాంత్, హౌజింగ్ ఏఈ శివ, ఐసీడీఎస్ సూపర్వైజర్ గోపిలక్ష్మి, ఏపీఎం సాయిలు, ఆర్ఐ గంగాధర్, వివిధ శాఖల అధికారులు, క్లస్టర్ స్థాయి అధికారులు, డ్వాక్రా సంఘం సభ్యులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అక్రమ నియామకాలపై ఆరోపణలు..?

**గోదావరిఖని, జనంసాక్షి :**
గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ డ్రైవర్ల నియామకాల విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఒక అంబులెన్స్కు ఇద్దరు లేదా ముగ్గురు డ్రైవర్లు సరిపోతారు. అయితే ఇక్కడ ఒక్క అంబులెన్స్కే ఆరుగురు డ్రైవర్లను నియమించినట్లు సమాచారం వెలువడింది. అంతేకాకుండా, వాహనం ఏర్పాటు చేయని బ్లడ్ బ్యాంక్కు కూడా డ్రైవర్ను నియమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది అధికారుల నిర్లక్ష్యాన్ని లేదా అవగాహన లోపాన్ని సూచిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను ఉపయోగిస్తూ వాటికి ప్రభుత్వ నిధులను చెల్లిస్తున్నారనే విషయం కూడా వెలుగులోకి వచ్చింది. ఈ విధంగా సుమారు మూడు సంవత్సరాలుగా ఆర్థిక దోపిడీ కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి సారించి పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సివిఎస్ఆర్ ఎంఓ కృపబాయ్ ని వివరణ అడిగేందుకు ప్రయత్నం చేయగా ఆమె అందుబాటులోకి రాలేదు.

## ప్రోటోకాల్ పాటించని మండల అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ కు అందని ఆహ్వానం

బోధన్, ఏప్రిల్ 16 ( జనంసాక్షి ) :
బోధన్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు వివిధ మండలాలలో ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాలకు కనీస సమాచారం ఇవ్వకపోవడం వారి పనితీరుకు అద్దం పడుతుందని చెప్పవచ్చు. ఎమ్మెల్యే తర్వాత నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు కలిగిన ఏకైక హోదా బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఉన్నప్పటికీ నియోజకవర్గ పరిధిలోని కొన్ని మండలాల అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ను పట్టించుకున్న దాఖలాలు లేవనే ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రభుత్వపరంగా చేపట్టే అన్ని కార్యక్రమాలకు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఆయా మండలాల అధికారులు సమాచారం అందించాల్సి ఉంటుంది. అయితే బోధన్, సాలూర మండల అధికారులు తప్ప నియోజకవర్గంలోని ఇతర మండలాల అధికారులు ఆయా మండలాలలో చేపట్టే కార్యక్రమాలకు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు సమాచారం ఇవ్వకపోవడంలో గల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు నియోజకవర్గంలోని ఎడపల్లి, రెంజల్ మండలాల అధికారులు ఏ ఒక్క కార్యక్రమానికి ఆహ్వానం పంపకపోవడంలో గల మతలబు ఏమిటో అధికారులకే తెలియాల్సి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బోధన్ మార్కెట్ కమిటీ పరిధి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వర్తిస్తున్నప్పటికీ ఆయా మండలాల అధికారులు మాత్రం బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పట్టించుకోకపోవడంతో పాటు ప్రభుత్వపరంగా చేపడుతున్న సమావేశాలు, ప్రారంభోత్సవాలకు సైతం సమాచారం ఇవ్వకపోవడం సిగ్గుచేటని పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రోటోకాల్ వివాదం బోధన్ నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారడంతో ఇప్పటికైనా అధికారులు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు ప్రభుత్వ సమావేశాలు, ప్రారంభోత్సవాలకు సమాచారం అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు.

## కాంతి హైస్కూల్లో ఘనంగా కాన్వకేషన్ డే




**ఆర్మూర్, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కాంతి హైస్కూల్ లో కాన్వకేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు.నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, మరియు ఫస్ట్ క్లాస్ విద్యార్థిని, విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని పూర్తిచేసుకుని నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వారికి ఆహ్వానం పలికారు. తదనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ శ్రీ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో విద్యను అందిస్తున్నామని వారన్నారు. టెక్నాలజీ ఏదైనా తల్లిదండ్రుల పర్యవేక్షణలోని ఉండాలని కోరారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,యాజమాన్యంపై ఉంటుందని వారు పేర్కొన్నారు.విద్యార్థిని, విద్యార్థులు ఎంత ఉత్సాహంతో పాల్గొని ఆనందంతో నృత్యాలు చేయడం వారి ఉపన్యాసాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్ కార్యక్రమం

**గన్నేరువరం, ఏప్రిల్ 16 (జనంసాక్షి):**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ? 99 రోజుల ఆక్షన్ ప్లాన్ లో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, జిల్లా వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఏ. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల సభ నిర్వహించారు. ఇట్టి సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి గ్యాస్ సిలిండరు, గృహ జ్యోతి (200) యూనిట్ల ఉచిత కరెంటు, సన్న వడ్లు బోనస్, చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజ్ టు ఎస్ హెచ్ జి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ సారీస్, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యం, వైద్యం పై, విద్య అంశములపై చర్చించడం జరిగినది. ఈకార్యక్రమంలో తాసిల్దార్ కనకయ్య,ఎస్సై నరేందర్ రెడ్డి, ఎంపీఓ సురేందర్, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాల అమలు బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్

**బోధన్, ఏప్రిల్ 16 ( జనంసాక్షి ) :**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టడం జరిగిందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ స్పష్టత చేశారు. గురువారం సాలూర మండల పరిధిలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న కాలంలో సైతం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో సాలూర ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారిని పద్మ, మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజుష, వ్యవసాయ శాఖ అధికారిణి శ్వేత, ఐసీడీఎస్ సూపర్వైజర్లు నందిని, గంగవేణి, పీఆర్ ఎఈ శివతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలు వంటి అంశాలను చదివి వినిపించారు.